




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం, నవంబర్ 26, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-


సీఎం ఎవరనేది తేల్చుకోలేకపోతున్న

## మహాయుతి పక్షాలు

ఢిల్లీలో పార్టీ పెద్దలతో చర్చలు జరిపి ముంబైకి ఫడణవీస్

ఫడణవీస్-శిందే సీఎంలుగా చెరి రెండున్నరేళ్లని ప్రచారం



**ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం 15వ అసెంబ్లీ ప్రారంభమైనట్లే**

**మహారాష్ట్రలో రాష్ట్రపతిపాలన ఉండకపోవచ్చు: నిపుణులు**

ముంబై, న్యూఢిల్లీ, నవంబరు25: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి స్పష్టమైన మెజారిటీ వచ్చినా, ముఖ్యమంత్రి ఎవరనే విషయంలో బీజేపీ, శివసేన, ఎన్సీపీ నేతలు ఇంకా ఓ నిర్ణయానికి రాలేకపోతున్నారు. ఢిల్లీలో బీజేపీ పెద్దలతో సమావేశమై చర్చలు జరిపిన దేవేంద్ర ఫడణవీస్ తిరిగి ముంబైకి వెళ్లిపోయారు. శివసేన అధ్యక్షుడు ఏక్‌నాథ్ శిందే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ కూడా ఢిల్లీలో బీజేపీ పెద్దలతో సమావేశంలో చర్చలు జరిపాకే తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే విషయంలో

మిగతా 2లో



**వన్యప్రాణుల సంరక్షణకు పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు**

మిగతా 2లో

## పీఠికకు బాసట

సామ్య, లౌకిక వాదాల చేర్పు సరైనదే

అవతారికను సవరించే అధికారం

పార్లమెంటుకు ఉంది.. విచారణ అనవసరం

సామ్యవాదం అంటే సమానత్వం

న్యూఢిల్లీ, నవంబరు 25: దేశంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించనున్న తరుణంలో సుప్రీంకోర్టు సోమవారం 'పీఠిక'కు సంబంధించి కీలక తీర్పును వెలువరించింది. 1976లో జరిగిన 42వ రాజ్యాంగ

## అన్న.. అదానీ.. అల్లుడు.. తమ్ముడు!



ఆ నలుగురి కోసమే రేవంత్

వీళ్లపైనే రేవంత్ ధ్యాస.. వాళ్ల ప్రయోజనాల కోసమే పనులు

ముఖ్యమంత్రి పనిచేసేది పేద ప్రజల కోసం కాదు

మహాలక్ష్మి అన్నడు.. మహారాష్ట్రలో తన్నులు తిన్నడు

లగచర్లకు అధికారులు పోతే నిరసన తెలిపింద్రు

సీఎం రేవంత్‌రెడ్డి పోతే ఉరికించి కొట్టుడు ఖాయం

మిగతా 2లో

## తొలి రోజే 'అదానీ' రచ్చ

లంచాల వ్యవహారంపై అట్టుడికిన సభలు

జేపీసీ, చర్చకు విపక్షాల పట్టు

లోక్‌సభ, రాజ్యసభలో వాయిదా తీర్మానాల

తిరస్కరణ.. సభలు రేపటికి వాయిదా

తొలి రోజే 'అదానీ' రచ్చ లంచాల వ్యవహారంపై జేపీసీ, చర్చకు విపక్షాల పట్టు..

మిగతా 2లో

న్యూఢిల్లీ, నవంబరు: పార్లమెంటు శీతాకాల సమావేశాల తొలిరోజే ఉభయసభల్లో గందరగోళం చెలరేగింది. అదానీ గ్రూపు అధినేత గౌతమ్ అదానీ తదితరులపై అమెరికా

మిగతా 2లో





## స్వావలంబన సాధించే దిశగా
# అడుగులు వేయాలి

రాష్ట్ర పరిస్థితులు సౌర విద్యుత్‌కు అనుకూలంప్రతి ఇల్లూ, కార్యాలయంలో సౌర విద్యుదుత్పత్తి

ఇంటిపై విద్యుత్ ఉత్పత్తి వల్ల అదనపు ఆదాయంపూర్తి సోలారే వినియోగించేలా 132 గ్రామాలు

కుప్పంలో వంద శాతం సౌర విద్యుత్తు పథకం అమలు.. ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సమీక్ష

అమరావతి, నవంబరు 25 : రాష్ట్రం సౌర విద్యుదుత్పత్తి కేంద్రం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. సోలరైజేషన్ కార్యక్రమంపై అధికారులకు పలు కీలక ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో ప్రతి ఇల్లూ.. ప్రతీ కార్యాలయంలో సౌరశక్తిని ఒడిసిపట్టాలన్నారు. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి, వినియోగంలో స్వావలంభన సాధించే దిశగా అడుగులు వేయాలని పిలుపు ఇచ్చారు. సౌర విద్యుత్తును పూర్తిస్థాయిలో వినియోగించేందుకు అవసరమైన ప్రణాళికలను సత్వరం అమల్లోకి తేవాలన్నారు. సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో మొత్తం 132 గ్రామాలను సోలార్ విద్యు త్తు వినియోగ మోడల్ గ్రామాలుగా మారుస్తామని, ఈ గ్రామాల్లో వంద శాతం సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ వినియోగిస్తారని సీఎం చెప్పారు. రాష్ట్రంలో సోలరైజేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని అదికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల గృహాలకు సోలార్ విద్యుత్ సౌకర్యంపై సమీక్షించా రు. వారి ఇళ్లపై సోలార్ విద్యుత్తు పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు. పూర్తి సోలరైజేషన్ కార్యక్రమంలో భాగంగా కుప్పంను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టడంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కుప్పం నియోజకవర్గంలో వంద శాతం సౌర విద్యుత్తు

మిగతా 2లో

## అదానీ నిధులు
# వద్దన్నాం

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. చిత్రంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

నేనేదో అప్పనంగా తీసుకున్నాననే చర్చ జరగడం ఇష్టం లేదు: సీఎం రేవంత్‌రెడ్డి

రూ.100 కోట్లు బదిలీ చేయొద్దని అదానీ సంస్థకు లేఖ రాశాం

నిధులు వద్దన్నంత మాత్రాన పాత ఒప్పందాల రద్దు సులువు కాదు

అసలు పెట్టుబడుల విషయంలో బీఆర్ఎస్ విధానమేంటి?

గతంలో వారు అదానీతో ఒప్పందాలు చేసుకున్నందుకు కేసీఆర్‌ను ప్రాసిక్యూట్ చేయాలా?.. వాళ్లది కడుపు మంట, కాకిగోల..

వాళ్లు అరుస్తుంటే మాకు ఉత్సాహం వస్తుంది

ఢిల్లీ వెళ్లేది బీఆర్ఎస్ వాళ్లలా పైరవీల కోసం కాదు..

రాష్ట్రానికి నిధుల కోసం వెళ్తున్నా.. మహారాష్ట్ర ఫలితాలపై కిషన్‌రెడ్డి ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మండిపాటు



హైదరాబాద్: రాష్ట్ర స్కిల్స్ యూనివర్సిటీ కోసం అదానీ సంస్థ ఇస్తామని ప్రకటించిన రూ. 100 కోట్లను తీసుకోవడం లేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అదానీ గ్రూపు విషయంలో వివాదాలు, జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అయితే పక్క రాష్ట్రాల్లో జరుగుతున్న వివాదాలకు, తెలంగాణ ప్రభుత్వానికి సంబంధం లేదని పేర్కొన్నారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు జంగా రాఘవరెడ్డి, రోహిణ్‌రెడ్డి, సామా

మిగతా 2లో

# జగిత్యాల జిల్లా యాదవ సంఘం అడహాక్ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 25 : యాదవ సంఘం జిల్లా స్థాయి సమావేశాన్ని రాయికల్ పట్టణంలోని గుడేటి రెడ్డి ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించి యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా గనవేని మల్లేష్ యాదవ్ అడహాక్ కమిటీ జిల్లా సలహా దారులుగా తొట్ల చిన్నయ్య యాదవ్, రెబ్బాస్ మల్లయ్య యాదవ్, కొలుముల రమణ యాదవ్, బల్కం మల్లేష్ యాదవ్, దండవేణి మల్లయ్య యాదవ్, ముక్కెర శేఖర్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గా మాధం వినోద్ యాదవ్, అంకం శంకర్ యాదవ్, కొక్కెర శేఖర్ యాదవ్, చిర్రం ప్రకాష్ యాదవ్, అడహాక్ కమిటీ మండలాల ఇంచార్జిలుగా 1.మెట్ పల్లి మండలం తిప్పన వేని రవి యాదవ్, పోతారపు రమేష్ యాదవ్, లక్కం మల్లేష్ యాదవ్. 2లికోరుట్ల మండలం కల్లూరి దేవన్న యాదవ్, డబుల్ మల్లేష్ యాదవ్, 3.కోరుట్ల టౌన్ జాల వినోద్ యాదవ్, జాల తిరుపతి యాదవ్. 4.మల్లాపూర్ మండలం మెడ కొకల శ్రీనివాస్ యాదవ్, బోయిని సిద్దయ్య యాదవ్, జెల్ల ప్రసాద్ యాదవ్, మ్యాకల అంజయ్య యాదవ్, బైరి రవి యాదవ్. 5.రాయికల్ టౌన్ ఆసరి మల్లేష్ యాదవ్, గంగవేణి కొమురయ్య యాదవ్. 6.రాయికల్ మండలం గంగుల తిరుపతి యాదవ్, గంగుల శ్రీనివాస్ యాదవ్. 7.బీర్ పూర్ మండలం చల్ల లక్ష్మణ్ యాదవ్, ఊరేడి కొమురెల్లి యాదవ్. 8.సారంగాపూర్ మండలం చిర్రం గంగన్న యాదవ్, మానుక గంగన్న యాదవ్. 9.ధర్మపురి మండలం జక్కుల భూమేష్ యాదవ్. 10.బుగ్గారాం మండలం ఎరవేని వినోద్ యాదవ్. 11.మల్యాల మండలం కొక్కెర మల్లేష్ యాదవ్. 12. మేడి పల్లి మండలం జాల శేఖర్ యాదవ్, ఐలవేణి సాయి యాదవ్. 13.కథలా పూర్ మండలం బర్ల మధు యాదవ్, రాచర్ల రవి యాదవ్, మ్యాదరవేణి రామాఆంజనేయ యాదవ్. 14.జగిత్యాల మండలం బైరి మహేష్ యాదవ్ (ప్రకాష్ యాదవ్) 15.గొల్లపల్లి మండలం ఆవుల వెంకటేష్ యాదవ్, కాలువ శ్రీనివాస్ యాదవ్, జక్కుల తిరుపతి యాదవ్ లను సమావేశంలో పాల్గొన్న సంఘ సభ్యులు సమిష్టిగా ఎన్నుకోవడం జరిగింది.. ఈ కమిటీ సభ్యులు వారి వారి మండలాలలో మిగతా యాదవులను కలుపుకుని సంఘ బలోపేతం, సభ్యత్వం గురించి తెలియచేసి జిల్లాలోని అన్ని గ్రామాలలో అందరికి తెలియచేసి సభ్యత్వం చేయించాలని నిర్ణయించనైనది.. సభత్వ రుసుము 200/- రూపాయలు గా నిర్ణయించడం జరిగింది. తొందరగా సభ్యత్వాలు పూర్తి చేసి సభ్యత్వం తీసుకున్న సభ్యుల ఓటింగ్ ద్వార జిల్లా మండల కమిటీని ఎన్నుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.. మొదటి సభ్యత్వాలను అలిశెట్టి భుచ్చి రాములు, తొట్ల చిన్నయ్య యాదవులకు అందించి సభ్యత్వాల డ్రైవ్ ని ప్రారంభించిన అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు..

# కాలేజి ప్రిన్సిపాల్ మందలించడంతో విద్యార్థిని అదృశ్యం

## చాకచక్యంగా ట్రేస్ చేసి పట్టుకున్న పోలీసులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 25... తార్నాక డేవిడ్ మెమోరియల్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ మందలించడంతో మనస్తాపానికి గురైన విద్యార్థిని కళాశాల నుంచి చెప్పా పెట్టకుండా వెళ్లిపోయిన సంఘటన సోమవారం తార్నాకలో చోటు చేసుకుంది. దీంతో మధ్యాహ్నం 3 గంటల నుంచి తార్నాకలోని డేవిడ్ మెమోరియల్ కళాశాల ఎదుట విద్యార్థిని తల్లిదండ్రులు వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి.. మౌలాలీ ఎస్పీ నగర్ ప్రాంతానికి చెందిన శ్రీవైష్ణవీ అనే విద్యార్థిని తార్నాకలోని డేవిడ్ మెమోరియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ సీఈసి ఫస్ట్ ఇయర్ చదువుతుంది. మధ్యాహ్నం లంచ్ పీరియడ్ తరువాత తరగతి గదిలో ఓ ఇద్దరు అమ్మాయిలు, ఓ అబ్బాయి కనిపించలేదు. దీంతో కళాశాల ప్రిన్సిపాల్ ఆరా తీయగా వారు కాలేజి క్యాంటీన్లో ఉన్నట్లు గుర్తించారు. వారిని పిలిపించి క్లాస్ వినకుండా క్యాంటీన్లో ఎందుకు ఉన్నారంటూ ప్రిన్సిపాల్ మందలించారు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన శ్రీవైష్ణవీ 3 గంటలకే కళాశాల నుంచి చెప్పా పెట్టకుండా బయటకు వెళ్లింది. సెల్ఫోన్ ద్వారా తన తండ్రికి ఫోన్ చేసి ఏడ్చుకుంటూ సారీ డాడీ అంటూ ఫోన్ పెట్టేసింది. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు కళాశాల వద్దకు చేరుకుని కళాశాల యాజమాన్యాన్ని నిలదీసారు. కాలేజి సమయం ముగియకుండా ఏవిధంగా బయటకు వెళ్లనిస్తారని ప్రశ్నించారు. కళాశాల యాజమాన్యం వేధింపులే తమ బిడ్డ మనస్తాపానికి కారణం అని పేర్కొన్నారు. ఓయూ పోలీసులు కళాశాలకు చేరుకుని విద్యార్థిని వివరాలను సేకరించారు. ఆచూకి కోసం ప్రయత్నిస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా శ్రీవైష్ణవిని కాచిగూడలో గుర్తించి పట్టుకున్నారు. ఓయూ పీఎస్ లో శ్రీవైష్ణవిని ఆమె తల్లిదండ్రులకు అప్పజెప్పడంతో కథ సుఖాంతం అయ్యింది. తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

# 111 ఏళ్ల చారిత్రక విశేషాలను తెలుపుతూ కలెక్టరేట్లో ఫొటో గ్యాలరీ

## హెరిటేజ్ వీక్ ఉత్సవాల్లో భాగంగా ప్రారంభించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




విశాఖపట్టణం వార్త మిర్రర్ : హెరిటేజ్ వీక్ ఉత్సవాల్లో భాగంగా 111 ఏళ్ల చరిత్ర కలిగిన విశాఖపట్టణం కలెక్టరేట్ విశిష్టతలను, విశేషాలను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులతో కలిసి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. భారత ఇర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకటించిన ప్రకారం నవంబర్ 19 నుండి నవంబర్ 25 వరకు "వైవిధ్యాన్ని కనుగొనండి & అనుభవించండి" అనే థీమ్తో నిర్వహించిన సాంస్కృతిక వారసత్వ వారోత్సవాలను పురస్కరించుకొని ఈ విశేష కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని అన్ని చారిత్రక ప్రదేశాలకు సంబంధించిన విశేషాలను తెలుపుతూ అతిపెద్ద గ్యాలరీ త్వరలోనే అందుబాటులోకి తీసుకు రానున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. హిస్టరీ ఆఫ్ హెరిటేజ్ బిల్డింగ్ గా కలెక్టరేట్ గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. గ్యాలరీ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్. భవానీ శంకర్, ఇంటాక్ ప్రతినిధులు అడ్వార్డ్ పాల్, డా. రాజశేఖర్, టూరిజం అధికారి జ్ఞానవేణి తదితరులు పాల్గొన్నారు.

### హిస్టరీ ఆఫ్ హెరిటేజ్ బిల్డింగ్ గా కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ భవనం ఆగస్టు 15, 1913న ప్రారంభమైంది. యాదృచ్ఛికంగా అదే రోజు మనం బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొందామ. ఇది 111 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గొప్ప చరిత్ర కలిగిన భవనం. పాత జిల్లా కలెక్టర్ కార్యాలయం 1803లో క్వీన్ మార్స్ పాఠశాలలో స్థాపించబడి, 1913లో ఈ భవనానికి మార్చబడింది. 1974లో వైజాగ్పట్నం 3 డివిజన్లుగా విభజించబడి 3 కలెక్టర్లను నియమించారు. 1803లో మాత్రమే వైజాగపట్నం జిల్లా లేదా జిల్లాకు అధికారికంగా పేరు పెట్టారు. ఎల్ జి కే ముర్రే మొదటి కలెక్టర్గా నియమితులయ్యారు. హెరిటేజ్ నిర్మాణం దాని ఆర్కిటెక్చరల్ డిజైన్కు అత్యంత ప్రసిద్ధి చెందింది. '%జు%' ఆకారపు నిర్మాణాన్ని మద్రాస్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ రూపొందించింది. రాజ్యాంగాన్ని అప్పటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వైజాగ్ %ూూ% లారీ పర్యవేక్షించారు. మొత్తం నిర్మాణ వ్యయం రూ.3,36,646/-. ఇ-ఆకారంలో ఉన్న నిర్మాణం ఇంగ్లండ్ను సూచించడం గమనార్హం. కారిడార్ చుట్టూ అద్భుతమైన భవనం, పోర్టికో సెమీ-వృత్తాకార రాతి మద్దతుపై మాత్రమే చెప్పుకోదగిన పెడిమెంట్లతో ఉంటుంది. '%జు%' ఆకారపు నిర్మాణం, విశాలమైన గోతిక్-శైలి కోట, బట్రెస్డ్ వాకిలి, టర్రెట్లు, క్రెనిలేటెడ్ పారాపెట్ వృత్తాకార-టరట్తో కూడా ఉంటుంది. ఇది ఇంజనీరింగ్ టెక్నాలజీ యొక్క లాజిక్. ఇది అద్భుతమైన మధ్యయుగ గోతిక్ ఆర్కిటెక్చర్ యొక్క ప్రతిరూపం, హెరిటేజ్ ఔత్సాహికులకు ఆకర్షణగా మిగిలిపోయింది.

# అన్న.. అదానీ.. అల్లుడు.. తమ్ముడు!



వరంగల్, నవంబర్ 25 : పేదలు, రైతుల కోసం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పని చేయడంలేదని.. సొంత అన్న, అదానీ, సొంత అల్లుడు, సొంత తమ్ముడి కోసమే పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఫార్మా విలేజీ పేరుతో సీఎం రేవంత్రెడ్డి సొంత అల్లుడి ఫార్మా దుకాణం కోసం పేద రైతుల భూములను గుంజుకుంటున్నాడని ధ్వజమెత్తారు. రేవంత్రెడ్డి సీఎం కుర్చీలో కూర్చొని మరో పది రోజులైతే ఏడాదవుతుందని, అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ నెరవేర్చలేదని దుయ్యబట్టారు. గ్యారెంటీల అమలులో విఫలమైనందుకు రాష్ట్ర ప్రజలకు రేవంత్రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు వచ్చేదని గుర్తుచేశారు. రేవంత్రెడ్డి వచ్చిన తర్వాత రైతు బంధు ఎగ్గొటిండని, రైతు బీమా బంధు పెట్టిండని, వడ్లకు బోనస్ బోగస్ అయ్యిందని మండిపడ్డారు. మహాలక్ష్మీ పథకం పేరు చెప్పి రేవంత్రెడ్డి మహారాష్ట్రలో తన్నులు తిన్నాడని ఎద్దేవాచేశారు. తెలంగాణలో ఆడబిడ్డలకు నెలకు రూ.2500 ఇస్తున్నామని మహారాష్ట్రలో అబద్ధం చెప్పినందుకు అక్కడి ఆడబిడ్డలు గట్టిగా బుద్ధి చెప్పారని దెప్పిపొడిచారు. 'తెలంగాణ ఆడబిడ్డలను మోసం చేసిండు.. మమ్మల్ని కూడా మోసం చేయడానికే వచ్చిండు అని మహారాష్ట్ర ఆడబిడ్డలు ముందే గమనించింద్రు.. అందుకే చైతన్యంతో కాంగ్రెస్ను తన్ని తరిమికొట్టింద్రు' అని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్రెడ్డి సొంత నియోకవర్గం కొడంగల్లోని లగచర్ల గిరిజన, దళిత, పేద రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వ దమనకాండకు నిరసనగా మహబూబాబాద్లో సోమవారం నిర్వహించిన గిరిజన మహాధర్నాలో కేటీఆర్ ప్రసంగించారు. '14 ఏండ్ల కిందట ఇదే మానుకోట ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఒక పెద్ద మలుపునకు కారణమైంది. మానుకోట రాళ్ల మహత్యమేమిటో తెలంగాణను అడ్డుకున్న ప్రతి ఒక్కడికీ తెలుసు' అని హెచ్చరించారు. 'ఎస్సీ, ఎస్టీ, బీసీల భూములను గుంజుకుంటం.. ఏం చేసుకుంటారో చేసుకోండి అని నియంతలా విర్రవీగుతున్న రేవంత్రెడ్డికి వ్యతిరేకంగా మానుకోట మహాధర్నాకు పెద్దఎత్తున గిరిజనులు, పేద రైతులు తరలివచ్చింద్రు' అని చెప్పారు. 'రేవంత్ సొంత నియోజకవర్గం కొడంగల్లోని దుద్యాల మండలం లగచర్లలో తొమ్మిది నెలలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల భూములను గుంజుకునేందుకు ప్రయత్నిస్తున్నరు.. అందుకే అక్కడి రైతులు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిపై తిరగబడ్డరు. పేద, చిన్న, సన్నకారు రైతులకు చెందిన మూడు వేల ఎకరాల భూములను ఫార్మా విలేజీ కోసం తీసుకుంటామని సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వం కాగితాల మీద కాగితాలు కదుపుతుంటే అక్కడ ఉండే మన లంబాడా గిరిజనులు, బంజారా ఆడబిడ్డలు తిరుగుబాటు చేసింద్రు. భూముల కోసం అక్కడి రైతులు 9 నెలలుగా టెంట్ వేసుకుని ధర్నా చేస్తున్నరు' అని వివరించారు. వారితో మాట్లాడేందుకు ముఖ్యమంత్రికి 9 నెలలుగా సమయం దొరకడం లేదని విమర్శించారు. మానుకోటలో ధర్నా కోసం డీజీపీకి ఫోన్ చేస్తే 30 మంది రైతుల కోసం సంఘీభావంగా మానుకోటలో ధర్నా ఎందుకు అన్నారని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ పేదలు, దళిత, గిరిజన, బలహీన అన్నదమ్ములున్నారో వారందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టంచేశారు.

# స్వావలంబన సాధించే దిశగా అడుగులు వేయాలి

పథకాన్ని అమలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. కుప్పంలో 50,314 ఇళ్లు సోలార్ విద్యుత్కు అనుకూలంగా ఉన్నాయని, 2,66,15,521 చదరపు అడుగుల విస్తీర్ణంలో సోలార్ రూఫ్ టాప్ విద్యుదుత్పత్తికి అవకాశం ఉందని వెల్లడించారు. కుప్పం రెస్కో ప్రాజెక్టుకు మొత్తం రూ.286 కోట్ల వ్యయం అవుతుందని, ఇందులో రూ.114 కోట్లను లబ్ధిదారులు రుణంగా పొందే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నింటిపై సోలార్ పలకలు ఏర్పాటు చేసి వాటికి సౌర విద్యుత్తును అందిస్తామ ని చంద్రబాబు తెలిపారు. దీనివల్ల 100 మెగావాట్లకు సుమారుగా రూ.349 కోట్ల నుంచి రూ.379 కోట్ల మేర ఆదా అవుతుందన్నారు. లక్ష యూనిట్లకు పైగా విద్యుదుత్పత్తి లక్ష్యంతో సోలార్ రూఫ్టాప్ ఏర్పాటు కోసం 2,186 ప్రభుత్వ కార్యాలయాలను గుర్తించామన్నారు. 19,53,369 చదరపు మీటర్ల పరిధిలో సౌర విద్యుత్తు పలకలు ఏర్పాటు చేస్తే ఏడాదికి రూ. 262.25 కోట్ల వ్యయం అవుతుందని సీఎం చెప్పారు. ఎన్టీపీసీ విద్యుత్తు వ్యాపార్ నిగమ్ లిమిటెడ్ దీన్ని చేపట్టనున్నదని, దీనికి ప్రభుత్వ గ్యారెంటీ ఇవ్వనుందని చెప్పారు. కాగా, సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటులో పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. వ్యవసాయ పంపుసెట్ల కోసం పీఎం కుసుమ్ను అమలు చేస్తామన్నారు.

### 30 లక్షల ఇళ్లలో పీఎంఎస్జీఎంబీవై

పీఎం సూర్యఘర్-ముఫ్త్ బిజిలీ యోజన పథకంలోకి కోటి గృహాలను తేవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో 30 లక్షల ఇళ్లకు ఈ పథకాన్ని అమలు చేయాలని కేంద్రం నిర్దేశించింది. ఒక కిలో వాట్ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు రూ.50,000 ఖర్చు అవుతుండగా.. కేంద్రం రూ. 30,000 సబ్సిడీ ఇస్తోంది. అదే విధంగా 3 కిలోవాట్లకు పెట్టుబడి రూ.1.45 లక్షలకుగాను కేంద్రం రూ.78,000 సబ్సిడీ ఇస్తుంది. రాష్ట్రంలో ఈ పథకానికి సమ్మతి తెలుపుతూ ఇప్పటి వరకూ 6,33,045 మంది గృహ విద్యుత్తు వినియోగదారులు రిజిస్టర్ చేసుకున్నారని అధికారులు తెలిపారు. వీరిలో పీఎం సూర్య ఘర్ పథకానికి 70,110 దరఖాస్తు చేసుకున్నారని, 4,961 గృహాలపై సోలార్ ప్యానల్స్ అమర్చడం పూర్తయిందని వివరించారు.

# టూరిజం హబ్గా ఆంధ్రప్రదేశ్

అభివృద్ధికి కీలక నిర్ణయాల తీసుకున్నట్లు వెల్లడించారు. సోమవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి కార్యాచరణ, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలుపై సహచర మంత్రులు, అధికారులతో పవన్ కల్యాణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ "రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలి. కర్నూలు జిల్లా ఆదోని, దొండపాడు, ఉమ్మడి కడప జిల్లా సిద్ధవటం లాంటి ప్రాంతాల్లో విద్యార్థుల కోసం అడ్వెంచర్ థీమ్ పార్క్లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎకో టూరిజానికి సంబంధించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించాం" అన్నారు.

# పీఠికకు బాసట

రాజ్యాంగ సవరణలు చేసే అధికారం పార్లమెంటుకు ఉందని తెలిపింది. రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26న ఆమోదించగా అనంతరం ఎప్పుడో 1976లో పీఠికను సవరించి 'సామ్యవాదం', 'లౌకికవాదం' అన్న పదాలను ఎలా చేర్చుతారంటూ సుబ్రహ్మణ్య స్వామి ప్రశ్నించారు. అలా చేర్చడం ద్వారా మొదటి నుంచే ఈ భావనలు అమల్లో ఉన్నట్టైందని అభ్యంతరం చెప్పారు. దీనిపై ధర్మాసనం స్పష్టతనిస్తూ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తేదీ సవరణలకు అడ్డంకి కాబోదని తెలిపింది. "రాజ్యాంగ సవరణకు 368 అధికరణం ద్వారా పార్లమెంటుకు సంక్రమించిన అధికారం నిర్వివాదమైనది. ఆ అధికారాన్ని ఇప్పుడు సవాలు చేయలేదు" అని పేర్కొంది.

### సమానత్వ భావనకు మరో రూపం

పిటిషనర్లు ప్రధానంగా అభ్యంతరం తెలిపిన 'సామ్యవాదం', 'లౌకికవాదం' అన్న పదాల చేర్పుపై ధర్మాసనం వివరణ ఇచ్చింది. ఇది రాజ్యాంగం మౌలిక సూత్రమైన 'సమానత్వం' అన్న భావనను మరో రూపంలో చెప్పడమేనని స్పష్టం చేసింది. పీఠికలో 'లౌకిక వాదం' అన్న పదాన్ని ఎందుకు చేర్చాల్సి వచ్చిందన్న దానిపై జస్టిస్ ఖన్నా వివరణ ఇస్తూ.. "సమానత్వానికి, ప్రజా ప్రయోజనానికి అడ్డంకులు కలిగించేలా మత విశ్వాసాలు ఉంటే అందులో రాజ్యం జోక్యం చేసుకుంటుంది. ఈ స్పష్టత కోసమే పీఠికలో 'సెక్యులర్' అన్న పదాన్ని పొందుపరిచారు" అని వివరించారు. లౌకికవాద భావనను దేశ పరిస్థితులకు అనుగుణంగానే అర్థం చేసుకోవాలన్నారు.



# తొలి రోజే 'అదానీ' రచ్చ

చర్చించాలని, ఈ అంశంపై జేపీసీని వేయాలని డిమాండ్ చేస్తూ ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చించాలని కోరారు. సభాపతి అంగీకరించకపోవడంతో నినాదాలు చేశారు. దీంతో ఆయన సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి సభ ప్రారంభమైన తర్వాత కూడా విపక్ష సభ్యులు జేపీసీకి పట్టుబట్టడంతో బుధవారానికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. మంగళవారం పార్లమెంటు భవనంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించనున్నారు. భారత రాజ్యాంగం 1949 నవంబరు 26న అమల్లోకి వచ్చి 75 ఏళ్లయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపడుతున్నారు. ఇంకోవైపు.. శీతాకాల సమావేశాల్లో 16 బిల్లులు ప్రవేశపెట్టాలని మోదీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కీలకమైనది. ఉభయ సభల భేటీకి ముందు ఇండియా కూటమి నేతలు రాజ్యసభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే కార్యాలయంలో సమావేశమయ్యారు. అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలపై చర్చకు ఐక్యంగా పట్టుబట్టాలని నిర్ణయించారు. ఉభయసభలూ వాయిదాపడ్డాక ఎంపీలు వేణుగోపాల్, జైరాం రమేశ్, ప్రమోద్ తివారీ తదితరులు మాట్లాడారు. అదానీపై చర్చకు ప్రభుత్వం భయపడుతోందన్నారు.

### జేపీసీ గడువు పొడిగించాలి

వక్ఫ్ సవరణ బిల్లుపై ఏర్పాటైన జేపీసీ కాలపరిమితిని పొడిగించాలని ఈ కమిటీలోని ప్రతిపక్ష సభ్యులు స్పీకర్ ఓం బిర్లాను కోరారు. బిల్లుపై విస్తృతమైన చర్చ జరగాలంటే కమిటీకి సహేతుకమైన సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు, దేశవ్యాప్తంగా ఉన్న వక్ఫ్ ఆస్తులను కాజేసేందుకే కేంద్రప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును తీసుకువచ్చిందని ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆరోపించింది.

### మహారాష్ట్ర ఓటమిని జీర్ణించుకోలేకే..

ఉభయసభల కార్యకలాపాలను విపక్షాలు స్తంభింపజేయడంపై బీజేపీ మండిపడింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో, దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో ఘోరపరాజయాన్ని జీర్ణించుకోలేక అదానీ అంశాన్ని అడ్డుపెట్టుకుని తమపై దాడిచేస్తున్నాయని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ధ్వజమెత్తారు. 'ఎన్నికల్లో పరాజయాలతోమీలో నిరాశానిస్పృహలు ఏర్పడి ఉండొచ్చు. దానికి సభలను అడ్డుకుని ప్రతిఘటిస్తారా' అని ప్రశ్నించారు. విపక్షాల చర్య ప్రజలపై దాడేనని గిరిరాజ్సింగ్ ఆరోపించారు.



## రాఘవేంద్ర నగర్ కాలనీ లో బాక్స క్రికెట్ ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 25 ==

మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలోని 04వ డివిజన్ పరిధిలోని జిల్లెలగూడ రాఘవేంద్ర నగర్ కాలనీ నందు నూతనంగా ఏర్పాటుచేసిన “బాక్స క్రికెట్” ను ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రా రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మునిసిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి,మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ కీసర గోవర్ధన్ రెడ్డి, సిద్దాల పద్మ అంజయ్య,సిద్దాల లావణ్య బీరప్ప ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గోపి యాదవ్,మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## అనాజిపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### బిఆర్ఎస్ నాయకులు జనగాం పాండు-డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి మండలం అనాజిపురం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బత్కా అశోక్ యాదవ్ కు జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, జిల్లా నాయకులు డా ర్యాకాల శ్రీనివాస్ గార్ల ఆధ్యర్యంలో భువనగిరి లో వారికి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా డా, ర్యాకాల శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి, ప్రజలకు సేవలు చేస్తూ,ఇలాంటి జన్మదిన వేడుకలు మరోన్నో జరుపుకోవాలని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆశీస్సులు నీపై ఉండాలనీ తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిల్వేరు మదు,జనగాం మహేష్,శ్రీరాం శరత్ యాదవ్,రత్నపురం వెంకటేష్, బాత్క అశోక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



## ఆల్ నూర్ బైతుల్ మాల్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు నగదు పంపిణీ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 25

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోనీ బంగారిగడ్డ లో అనారోగ్యం తో బాధ పడుతున్న మొహమ్మద్ హాజీ కి,మొహమ్మద్ యూసుఫ్ కూతురు పెళ్లికి ఆల్ నూర్ బైతుల్ మాల్ సొసైటీ తరపున 11,000 రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆల్ నూర్ బైతుల్ మాల్ అధ్యక్షులు సయ్యద్ వహీద్ మాట్లాడుతూ ఆల్ నూర్ బైతుల్ మాల్ సొసైటీ నిరుపేదల సంక్షేమం కోసం గత 20 సంవత్సరాలుగా కృషి చేస్తున్నది అని తెలిపారు. పేదల సంక్షేమం కోసం ఎవరైనా జకాత్ , ఫిత్రా ఇవ్వాలనుకుంటే మా సంస్థకు ఇవ్వగలరని కోరారు. కార్యక్రమంలో సభ్యులు హాఫిజ్ ఖమృద్దీన్, ఎండీ జాఫర్, సయ్యద్ ఇబ్రహీం , మీర్ షాహద్ అలీ, ఎండీ యూసుఫ్ , అతహర్ తదితరులు పాల్గొన్నారు.







## శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప దీక్ష మలధారణ స్వాముల నిత్య అన్నదానం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 25

చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో 5వ రోజు అన్నదానం కార్యక్రమం నిర్వహించిన బొమ్మని నర్సింహ గౌడ్ లక్ష్మమ్మ కుమారుడు బొమ్మని రాజశేఖర్ గౌడ్ శ్వేత మనవడు అద్విక్ గౌడ్ అన్నదానం నిర్వహించడం జరిగింది. వారికి కుటుంబానికి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి అని అయ్యప్పస్వామిని స్వాములు మనసారా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తొర్పునూరి నర్సిహ్మా గౌడ్, చెవగొని మహేష్ గౌడ్,ఐతగొని శ్రీను గౌడ్,కళ్లెం నాగరాజు గౌడ్,బత్తుల మల్లేష్ గౌడ్, పోల్దాస్ రాజు, మరగొని గణేష్ గౌడ్, చెరకు రాము గౌడ్,ఉప్మాగుల శ్రీశైలం గౌడ్, పబ్బు శ్రీకాంత్ గౌడ్,మేకల అనిల్, మలిగే రవి, సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్, జగన్, చెరకు రాకేష్ గౌడ్, మార్గం శేఖర్,ఆప్పిడి శేఖర్ రెడ్డి, శివ, చెవగోని శ్రవణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్,తదితరులు పాల్గొన్నారు..

# రికార్డు స్థాయిలో 22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

### నిధులు సమకూర్చుకుంటూ.. సంక్షేమ పథకాల అమలు..!

### 500 బోనస్ తో ఎకరాకు పదివేల లబ్ది

### రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### పట్టభద్రుల ఎమ్మెల్సి జీవనరెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 25

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 11 నెలలు గడుస్తుందని ఇచ్చిన హామీల అమలుకు నెలనెలా నిధులు సమకూర్చు కుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాలేశ్వరం, మేడిగడ్డ ఎత్తిపోతల అవసరం లేకుండానే వరద కాలువల నీటితో గత లో కంటే రికార్డు స్థాయిలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకాలకు 500 రూపాయల బోనస్ అందిందని దీంతో రైతుకు ఎకరాకు 10వేల లబ్ది చేకూరుతుందని తెలిపారు. జగిత్యాల జిల్లాలో గత సంవత్సరం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ కాగా ఈ సీజన్లో 1 కోటి 44 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని, గతం కంటే రెట్టింపు స్థాయిలో ధాన్యం సేకరణ జరగడం కాంగ్రెస్ రైతు ప్రభుత్వం అనడానికి నిదర్శనమన్నారు. సన్న రకాల ధాన్యాన్ని బయట విక్రయిస్తే ప్రభుత్వం అందించే 500 బోనస్ వర్తించదని కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 18 వేల కోట్లతో



రైతులకు రుణమాఫీ చేపట్టిందని సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులకు ప్రభుత్వం రుణమాఫీ అమలుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు రుణమాఫీ తో పాటు, సన్న రకాలకు 500 బోనస్ అందిస్తుందని దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ కానీ, సన్న రకాలకు 500 బోనస్ అందించిన రాష్ట్రం ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి ప్రజలకు అండగా ఉండేందుకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సబ్సిడీ సిలిండర్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్ రెడ్డి, ఆలయ చైర్మన్ లు దాసరి గంగాధర్, రాము, నాయకులు ఎద్దండి భూమరెడ్డి, బాపురపు నర్సయ్య, అత్తినేని గంగారెడ్డి, బత్తిని భూమయ్య, చింతలపల్లి గంగారెడ్డి, తలారి రాజేష్, కొమ్ముల ఆది రెడ్డి, షాకీర్, ఏలేటి జలంధర్, ,శ్రీకాంత్, నరసింహారెడ్డి, గుండేటి ఆనందం, అశోక్, రాజశేఖర్, రమేష్ నాయక్, నాగరాజు, శివ, రాజేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 25

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణను మెగుదాల రమేష్ గౌడ్ - సాహితీ దంపతులు నిర్వహించినారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ దాత మాట్లాడుతూ అయ్యప్ప మాల వేయడం పూర్వజన్మలు చేసుకున్న పుణ్యఫలం అయ్యప్ప మాల వేసుకున్న వారికి అన్నదానం చేయడం మా అదృష్టం అయ్యప్ప అనుగ్రహంతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండి భక్తి మార్గంలో నడవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురు స్వామి,చింతల సాయిలు, పెద్దగోని రమేష్ గౌడ్, సుక్క సుదర్శన్, గుత్తికొండ సుధీర్,కుంటల శశికాంత్,గోశిక రాజేందర్, బోరం రాజశేఖర్ రెడ్డి,బొడ్డు రాజేందర్ రెడ్డి, మాదాని సంపత్, శ్రీను,నరసింహ, అనిల్ కుమార్, తూర్పాటి వెంకటేష్, బోరెం దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## శ్రీకృష్ణ యాదవ సంఘం నాయకులు బాత్క అశోక్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)భువనగిరి మండల కేంద్రంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి బత్కా అశోక్ యాదవ్ జన్మదిన సందర్భంగా శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ యాదవ్ మరియు జిల్లా కమిటీ ఆధ్యర్యంలో భువనగిరి లో బాత్క అశోక్ యాదవ్ కు ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరోన్నో జరుపుకోవాలని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆశీస్సులు వారి పై ఉండాలనీ కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్ యాదవ్,నక్కల చిరంజీవి యాదవ్,జిల్లా యూత్ అధ్యక్షులు ర్యకల రమేష్ యాదవ్,యూత్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం శరత్ యాదవ్,సిల్వర్ మధు నాయకులు పాల్గొన్నారు




## స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంబిటస్ ద స్కూల్ విద్యార్థులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 25

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని అంబిటస్ ద స్కూల్ కు చెందిన విద్యార్థులు,ఏఎస్ ఆర్ ఇంటర్ స్కూల్ హైదరాబాద్ వారు నిర్వహించిన రెండవ స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో విశేష ప్రతిభను కనబరిచారు. అంబిటస్ ద స్కూల్ నుండి 24 మంది పాల్గొనగా వారిలో 12 మంది విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారు. స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏ ఎస్ ఆర్ ఇంటర్ స్కూల్ ఛాంపియన్షిప్ వారు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం అంబిటస్ విద్యా సంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు.2024 - 25 విద్యా సంవత్సరంలో ప్రారంభించిన పాఠశాలలో విద్యార్థులు స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో తొలిసారిగా తమ విశేష ప్రతిభను కనబరచడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్కేటింగ్ కోచ్ సిహెచ్ సైదులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల ఎమ్మార్పీఎస్ పూర్తి స్థాయి కమిటీ ఎన్నిక



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 25

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీస్ మండల నిర్మాణ కమిటీ ఇన్చార్జి పోడేటీ సునీల్ మాదిగ ఆధ్వర్యంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం మాదిగ, ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో జరిగినటువంటి ఉమ్మడిగా జిల్లా సమీక్ష సమావేశంలో తీసుకున్నటువంటి నిర్ణయంలో భాగంగా నూతన మండల కమిటీ ఏర్పాటు చేసి రానున్న రోజుల్లో ఎమ్మార్పీఎస్ ని బలోపేతం చేసి మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి రాయికల్ మండల అధ్యక్షులుగా దొబ్బల వేణు గోపాల్, అధికార ప్రతినిధిగా, పాలెపు సురేష్, ఉపాధ్యక్షులుగా నక్క భీమేశ్, ప్రధాన కార్యదర్శిగా బెక్కం వెంకటేష్, ప్రచార కార్యదర్శిలుగా కండ్లపల్లి నరేష్, మారంపల్లి గంగారెడ్డి తో మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



## గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో కోటి దీపోత్సవం

### ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కెవిబి కృష్ణ రావు,

### ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 25

చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం లో కార్తీకమాస సోమవారం సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ట్రినిటీ విద్యాలయాల సంస్థ సౌజన్యంతో కోటి దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జ్ఞాన్ ప్రతిష్టాన్ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కె వి బి కృష్ణ రావు,ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ళ మురళి గౌడ్,గుర్రం వెంకటేశం,పోలోజు శ్రీనివాస్ చారి,గాంధీ గ్లోబల్ సభ్యులు బొబ్బిళ్ళ సంధ్య,వనం మమత,కీర్తన, జ్యోతి,సింగర్ కొండ శైలజ,పార్శీ నికిత, తూర్పునూరి భవాని,నిమ్మల అందాలు,కాసాని ఐలమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా డా, ర్యాకల శ్రీనివాస్

### ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా - ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలోని శ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా డా, ర్యాకల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గ్రామంలో దేవాదాయ శాఖ కమిటీ మాజీ సర్పంచుల అధ్యక్షతన కమిటీ వేయడం జరిగినది అట్టి కమిటీ కి గౌరవ అధ్యక్షులుగా మాజీ సర్పంచులు ఓరుగంటి నాగయ్య గౌడ్, బొమ్మరపు సురేష్, ఉపాధ్యక్షులుగా వరుగంటి వేణు, పండుగ కిరణ్, బొమ్మారపు బాలరాజ్, ఓరుగంటి అఖిల్ గౌడ్,ప్రధాన కార్యదర్శి వరుగంటి రమేష్ గౌడ్,కోశాధికారి రాంపలి అరుణ్, గంజి సందీప్ సహాయ కార్యదర్శి వరుగంటి సుధీర్ గౌడ్, రాంపల్లి అనిల్ ,సలహాదారులు వరుగంటి కృష్ణ రాంపల్లి అజయ్ ,బింగి పాండు, రాంపల్లి నాగరాజు, గుండ్లపల్లి భరత్, ఓరుగంటి సాయి, కొంపల్లి ప్రసాద్ ఎన్నికయ్యారు తాజ్పూర్ గ్రామ లో పార్టీలకు అతీతంగా కంటి వేయడం జరిగిందని తెలిపా





## పలు ప్రాంతాల్లో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న- కాంగ్రెస్ నేత ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఫలక్ నామ కాలనీకి చెందిన కొలుగూరి దశరథ -దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని. కొలుగూరి దశరథ దంపతులకు బహుమతి అందజేశారు. ఉప్పల లింగస్వామి. హయత్ నగర్ అయ్యప్ప నగర్ కాలనీలో సురపల్లి శ్రవణ్ కుమార్-అశ్విని దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొని. దంపతులకు బహుమతిని అందజేశారు కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో తనతో పాటు కాంగ్రెస్ నాయకులు జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, నారాయణపూర్ మాజీ సర్పంచ్ కాన్ రెడ్డి నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పల కృష్ణ, గునిగంటి రాజు, మూసా ఖాన్ తదితరు లు పాల్గొన్నారు



## ఫిలిం ఛాంబర్ లో మన కుటుంబం చిత్రం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మైనార్టీ నాయకులు ఎండి రహీమ్ షరీఫ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

జూబ్లీహిల్స్ ఫిలిం ఛాంబర్ లో మన కుటుంబం చిత్రం పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన కుటుంబం సినిమాని ప్రజలు ఆదరించాలని. ప్రజాఆదరణ పొందాలని సినిమా హీరో రవివర్మ కు డైరెక్టర్ రాఘవకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు కార్యక్రమంలో సినీ హీరో రవివర్మ, నిర్మాత మురళి, డైరెక్టర్ ఆకుల రాఘవ, నిర్మాత కల్వ కొండ హేమలత, సినిమా టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు

## కిక్ బాక్సింగ్ లో సత్తా చాటిన కిష్టంపేట విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 25



జగిత్యాల పట్టణం విరూపాక్షీ గార్డెన్ లో జరిగిన జిల్లా కిక్ బాక్సింగ్ పోటీలలో రాయికల్ మండలం కిష్టంపేట కు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. వివరాల్లోకి వెళ్తే రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి మంగళరాపు జమున-శంకర్ కూతురు సహస్ర బంగారు పథకం, దానవేణి మల్లేష్ - లావణ్య ల కూతురు సమన్విత కు రజత పతకం, దానవేణి రిత్విక్ కు రజత పతకం,ఆడెపు వినోద్-శిల్ప ల కూతురు ప్రజ్వల కు కాంస్య పతకం, ఆడెపు సురేష్ -కీర్తన ల కుమారుడు సుశీల్ కాంస్య పథకం సాధించారు. చిన్నతనంలోనే ఇలాంటి ప్రతిభ కనపరిచిన చిన్నారులను గ్రామ ప్రజలు అభినందించారు.

## జడ్పీహెచ్ఎస్ పారశాల విద్యార్థినిలకు షూస్ పంపిణీ చేసిన ఎంఇఓ బాలు

మిర్యాలగూడ , నవంబర్ 25:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ప్రభుత్వం అందించిన షూస్ అందించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారికి వంట వండే విషయంపై పలు సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు ఉంటాయని , నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని అందుకు కావాల్సిన నాన్యతతో కూడిన సరుకులు వాడాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలని మధ్యాహ్న భోజనానికి ఉపాధ్యాయులకు ప్రత్యేక డ్యూటీలు కేటాయించగలరని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో నక్షత్ర వనంలో వనభోజనాలు

దేవరకొండ నవంబర్ 25 వార్త మిర్రర్ :లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో సోమవారం నాడు నాగార్జునసాగర్ లో పిరమిడ్ మన మందిరంలో నక్షత్ర వనంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సభ్యులు ధ్యానం నిర్వహించారు. అనంతరం లైన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సభ్యులు కార్తీక మాసం సందర్భంగా నక్షత్ర వనంలో వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సహస్ర అధ్యక్షురాలు శిరందాసు శివ పార్వతి, చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ,ట్రెజరర్ మిరియాల మధుబాల,డిసి పగిడిమర్రి రాధా రాణి, డిసి మోర శ్రీదేవి, నారని బాలమణి,పుష్ప పిరమిడ్ ధ్యాన కేంద్రం లక్ష్మీ, శిరందాసు సుదర్శన్ తదితర పిరమిడ్ ధ్యాన కేంద్ర సభ్యులు పాల్గొన్నారు..

# గ్రామ సభ లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

## కోలాట బృందంతో ఘన స్వాగతం పలికిన మైనంపల్లి గ్రామ ప్రజలు

దేవరకొండ నవంబర్ 25 వార్త మిర్రర్ :గిరిజన సాధికారత కొరకై ధర్తి ఆబ కార్యక్రమంలో భాగంగా నేడు దేవరకొండ మండల పరిధిలోని మైనంపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభ లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూగిరిజనులకు సరైన మౌలిక సదుపాయాలు రహదారులు,నీళ్లు, ఆరోగ్యం,విద్య, టెలికం, విద్యుత్తు మరియు గృహ నిర్మాణం వంటి కనీస సౌకర్యాలు కల్పన కోసం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.ఈ పథకాన్ని మైనంపల్లి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాష్ట్ర ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి గిరిజన తండాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైనంపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్, సేత్య నాయక్,కొర్ర పాండు, ముచ్చర్ల



అంజయ్య,వెంకటయ్య, సేవ్య,రమేష్, ఏటిడబ్ల్యూ శ్రీనివాస్,సూపర్ వైజర్ డివి నాయక్, ఎంపిడిఒ డానియల్,తహసీల్దార్ సంతోష్ కిరణ్ ఏఓ రవి, ఐసీడీఎస్ సీడీపీఓ సూపర్ వైజర్ విజయ లక్ష్మీ,పంచాయతీ రాజ్ డీఈ లింగా రెడ్డి, ఏఈ శంకర్, పంచాయతి సెక్రటరీ లు సాగ్రమిన్,సరిత,స్వాతి,అయాలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో టీఎన్జీవో సర్వసభ్య సమావేశం

దేవరకొండ నవంబర్ 25 వార్త మిర్రర్ :తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని స్థానిక పి పి ఆర్ ఫంక్షన్ హాల్లో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగుల మురళి ప్రధాన కార్యదర్శి జయ శేఖర్ రెడ్డి టీఎన్జీవో దేవరకొండ యూనిట్ అధ్యక్షులు దాసరి రుణాదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భాగంగా దేవరకొండ నాన్ గెజిటెడ్ యూనియన్ లో దేవరకొండ నుండి బదిలీపై వెళ్లిన వారి స్థానంలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా యూనియన్ పటిష్టం చేయడం కోసం తాలూకా లెవల్లో కార్యవర్గం పటిష్టంగా ఉండవలసిన అవసరం ఉందని రాబోయే రోజుల్లో మన హక్కుల కోసము పోరాడవలసిన అవసరం ఉందని తెలియజేశారు, టీఎన్జీవోస్ నూతన భవన నిర్మాణం గురించి శాసన సభ్యులు బాలు నాయక్ నిర్మాణానికి పూర్తి బాధ్యత వహిస్తానమని హామీ ఇచ్చారని తెలియచేయటం జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తూ జిల్లా కార్యవర్గ సభ్యులు సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా యూనిట్ సభ్యులు వైస్



ప్రెసిడెంట్ దశరథ, కొండమల్లేపల్లి యూనిట్ అధ్యక్షులు కత్తుల మనోజ్ ప్రదీప్, కార్యదర్శిఎస్.మధు ట్రెజరర్ ఎస్.నాగరాజుఅప్కారీ ఫోరమ్ అధ్యక్షుడు కిరణ్ , టిఎన్జీవోస్ నల్గొండ టౌన్ కోశాధికారి దుర్గయ్య , హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రణదేవ్, సత్యనార్యణ, మిర్యాలగూడ వెటర్నరీ ఫోరమ్ అధ్యక్షుడు అజ్జిముద్దీన్, జానీ పాషా, నిర్మల, తదితరులు హాజరయ్యారు.

# బీటీ రోడ్డు పనులను అధికారులతో పరిశీలించిన ఎమ్మెల్యే బాలు నాయక్

డిండి నవంబర్ 25 వార్త మిర్రర్ :డిండి మండల పరిధిలోని ఏనేకుంట నుండి గోనబోయినపల్లి పిడబ్ల్యూడి రోడ్డు వరకు పిడబ్ల్యూడి రోడ్డు నుండి డాక్యా తండా వరకు నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను పార్టీ శ్రేణులు,ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన బీటీ రోడ్ల పనులు చేపట్టాలని, కాంట్రాక్టర్లు నాణ్యమైన రోడ్డు పనులను చేపట్టకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని కాంట్రాక్టర్లకు సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోంద న్నారు. నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ రోడ్డు సరిగా లేక ప్రయాణానికి ఆయా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు అని అన్నారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న కలను నెరవేర్చిన ఎమ్మెల్యే బాలు నాయక్ కుగ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, యువజన నాయకులు




గడ్డమీది సాయి,శైలేష్ సీపీఐ, రేఖ్యా నాయక్, లోక్య నాయక్, గోపాల్ నాయక్ లక్ష్మణ్ ,తేజ, వెంకట్రాం, ఆనంద్ రెడ్డి మహమ్మద్ అలీ,ఎంపిడిఒ వెంకన్న, కాంట్రాక్టర్ వెంకన్న,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జయ కేతనం ఎగరవేసిన చౌళ్ళరామారం టీమ్స్

వార్తా మిర్రర్ మోత్కూర్ నవంబర్ 25 జిల్లా స్థాయిలో ఈశా ఫౌండేషన్ సద్గురూ జగ్గీ వాసుదేవ్ సమక్షంలో నిర్వహించినత్రోబాల్ మరియు వాలీబాల్ క్రీడాల్లోమన జై శ్రీ రామ్ మహిళల టీమ్ 3 వ స్థాయి బహుమతిని,జై హనుమాన్ మహిళల టీమ్ 4వ స్థాయి బహుమతి గెలుచుకొవడం జరిగింది.మరియు వాలీబాల్ ఆడిన చౌళ్ళరామారం బాయ్స్ టీమ్ కన్సొలేషన్ బహుమతిని సాధించడం జరిగింది.రాత్రి సమయం అని కూడా లెక్కచేయ కుండాగట్టి పట్టుదలతో కృషి చేసి విజయాన్ని సాధించి, మన చౌళ్ళ రామారం ఊరిపేరు మరియు మా పేరు నిలబెట్టిన మన 3టీమ్స్ సభ్యులందరికీ పేరుపేరునా ఈ మురళి మనోహర జగన్నాథం అభినందనలు తెలియజేయుచున్నాడుమరియు వీరు వీరి ఇంటి నుండి స్కూల్ గ్రౌండ్ కి, అక్కడ నుండి జిల్లా స్థాయి గ్రౌండ్ వరకు వెళ్ళడానికి అనుమతి ఇచ్చిన వీరి కుటుంబ సభ్యుల అందరికి ప్రతేక ధన్యవాదనాలు తెలియజేయుచున్నాడు ఎందుకంటే మీరుగనుక అనుమతి ఇవ్వకుంటే ఇట్టి గెలుపు సాద్యపడకపోయ్ ఉండేది కాదు మన గ్రామానికి. మివారిపై ప్రేమనో లేక నాపై అభిమానమో లేక రెండునో ....!! మీకు ఉండడం చేతనె జిల్లా స్థాయి వరకు గ్రామోత్సవంలో పాల్గొని గెలుపొందడం జరిగింది కానుక కోటమర్తి గ్రామం నుండి 1 టీమ్ 1వ స్థాయి బహుమతి గెలుచుకొవడం జరిగింది వడాయి గూడెం గ్రామం టీమ్ 2వ స్థాయి బహుమతి గెలుచుకొవడం జరిగింది మొత్తానికి ఎక్కువ బహుమతులు జిల్లా స్థాయి నుండి గెలుచుకొని జయకేతనం ఎగరవేసింది అడ్డగూడూరు మండలం ఈ క్రీడాల్లో అన్నివిధాల సహాకరించిన ఖమ్మంపాటి కుమార్ మరియు ఈశా ఫౌండషన్ వారందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయుచున్నా రు.





## టీఎస్ యుటీఎఫ్ నల్లగొండ అధ్యక్షుడిగా బక్క శ్రీనివాస్ ఆచారి

మిర్యాలగూడ , నవంబర్ .25:-( వార్త మిర్రర్) నార్కట్ పల్లి లో జరిగిన టీఎస్ యుటిఎఫ్ ఆరో జిల్లా మహాసభలో జిల్లా అధ్యక్షునిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు బక్క శ్రీనివాస్ ఆచారి, ప్రధాన కార్యదర్శిగా పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షులుగా నర్రా శేఖర్ రెడ్డి, బడుగు అరుణ, కోశాధికారిగా ఒడిత్య రాజు, ఎఫ్డబ్ల్యూఎఫ్ కన్వీనర్ గా గేర నరసింహ, ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శిగా మిర్యాలగూడెం డివిజన్కు చెందిన శ్రీ మోర్తాల శ్రీనివాస్ రెడ్డి, ఆడావత్ చిన్న వెంకన్న, గుండా వేదశ్రీ, కొమర్రాజు సైదులు, ఎఫ్డబ్ల్యూఎఫ్ మెంబర్ గా దాసరి ప్రభాకర్, క్రీడా కన్వీనర్ గా, బెడుదూరి సురేందర్ రెడ్డి ఎన్నికైనారు. నూతన కమిటీని మిర్యాలగూడ పట్టణం, రూరల్, దామరచర్ల, అడవిదేవలపల్లి, త్రిపురారం, నిడమనూరు, వేములపల్లి, శాఖల బాధ్యులు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రెండు సంవత్సరాల కాలంలో విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో యుటిఎఫ్ సంఘాన్ని ప్రథమ స్థానంలో ఉంచాలని కోరారు.




## మిర్యాలగూడ పెద్ద మస్జిద్ కమిటి ఎన్నికలు నిర్వహించాలి

### సబ్ కలెక్టర్ అమిత్, ఎమ్మెల్యే బిఎల్ఆర్ లకు వినతి

మిర్యాలగూడ , నవంబర్ 25:- (వార్త మిర్రర్) మస్జిదే ఎ సరాయి మీరాలమ్ మిర్యాలగూడ మస్జిద్ కమిటి ఎన్నికలు నిర్వహించాలని ముసల్లియానే(నమాజ్ చేసే వారు)మస్జిదే ఎ సరాయి మీరాలమ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ లకు వినతిపత్రం అందజేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని రాష్ట్ర వక్ఫ్ బోర్డు పరిధిలోని పురాతన మస్జిదే సరాయి మీరాలమ్ (పెద్దమస్జిద్) కమిటీ కార్యవర్గం గడువు ఈ నెల 16న ముగిసిందన్నారు. గత 30 సంవత్సరాల నుంచి మస్జిద్ కమిటి ఎన్నికలు నిర్వహించడం లేదని చెప్పారు. ప్రత్యేక చోరవ తీసుకొని ప్రజాసామ్యబద్ధంగా మస్జిద్ కమిటీ కార్యవర్గం ఎన్నికలు నిర్వహించే విదంగా చర్యలు తీసుకోవాలి. ఎన్నికలు నిర్వహించాలని లేకుంటే కొత్త కమిటిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు హామీదొద్దీన్,ఎండి అస్లాం, నాజిమ్ కౌన్సిలర్ జాని పాషా, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్లా, సలీం, అరిఫ్, అవాజ్ జిల్లా నాయకులు ఎండి అంజద్, ఆయూబ్, సమీఖాద్రి, ముజీబ్, మోహిద్, నాజీం, జమీర్, నాహీద్ పాల్గొన్నారు.



## ఐక్యత సేవలు"ఆదర్శ"వంతం

**– సామాజిక సేవా కార్యక్రమాలల్లో"ఐక్యత" ఫౌండేషన్**

**– ఉచిత కంటీ వైద్య శిబిరాన్ని సందర్శించిన ఆమనగల్ ఎక్సైజ్ సిఐ బధ్యానాథ్ చౌహాన్.**

కల్వకుర్తి .ఆమనగల్ నవంబర్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి:-సామాజిక సేవా కార్యక్రమాలతో ఐక్యత ఫౌండేషన్ పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, బలహీన వర్గాల వారికి ఆర్థిక నివ్వడం వంటి రంగాలతో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో ఐక్యత ఫౌండేషన్ ప్రజలలో నమ్మకంతో ఉంది. గత వారం రోజులుగా ఐక్యత ఫౌండేషన్ మరియు శంకర నేత్రాలయ చెన్నై వారి ఆధ్వర్యంలోఅమనగల్ శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన సందర్శించిన ఆమనగల్ ఎక్సైజ్ సిఐ బద్రి నాయక్ మాట్లాడుతూనిరుపేదలకు బాసటగా నిలుస్తూ నిస్వార్థంగా సేవలు చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్-సి.ఓ.ఓ శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు,నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఇంత అత్యాధునిక టెక్నాలజీ తో కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను కూడా అందించడం చాల గొప్ప విషయమని,ఫౌండేషన్ సేవలు ఇంకా గొప్పగా కొనసాగాలని కొనియాడారు.అదే విధంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూమూడు రోజులుగా కంటి శుక్లాల ఆపరేషన్లు కొనసాగుతున్నాయనిఇప్పటి వరకు 162 మంది పేషంట్లు కంటి శుక్లాల ఆపరేషన్ సెలెక్ట్ చేయగా86 మంది పేషంట్లకు విజయవంతంగా సర్జరీ పూర్తిచేయడం జరిగింది.ఇంకా మిగితా పేషంట్లుకు27 తారీఖు బుధవారం వరకు విడతల వారిగా ఆపరేషన్లు ప్రక్రియ కొనసాగుతుందని ఈ ఉచిత కంటి శిబిరంలోఈ రోజుతో సుమారు 5000 మందికి పైగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించారని వీరిలో 4300 మంది పేషంట్లకు కంటి పరీక్షలు నిర్వహించగాదాదాపు 3000 మందికి పైగా పేషంట్లు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఆమనగల్ ఎక్సైజ్ సిఐ బధ్యా నాథ్ చౌహాన్ గారితో పాటుఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్,మల్లేష్ నాయక్,కొండల్ రెడ్డి,అభినవ్ రెడ్డి,కొండల్ యాదవ్,రమేష్ నాయక్,మల్లయ్య, శేఖర్, యాదయ్య, శ్రీపతి, శ్రీను,మహేష్, కళ్యాణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

డిండి నవంబర్ 25 వార్త మిర్రర్ : గ్రామీణ ప్రాంతాల పేదలకు వైద్యం అందించడంలో లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అనిర్వచనీయమైన వని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్స్ వారి సహకారం తో దిండి మండల కేంద్రంలో రఘురామ జనరల్ క్లినిక్ వద్ద ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. వివిధ జబ్బులకు సంబంధించిన 300 మంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజానికి లయన్స్ క్లబ్ లాంటి సంస్థలు ఎంతో అవసరమని తెలిపారు. దిండి మండలానికి చెందిన కీర్తిశేషులు రత్నమ్మ కీర్తిశేషులు జనార్దన్ రెడ్డి తూము వసుమతి ఆర్థిక సాయంతో మందులు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ సెక్రటరీ సముద్రాల ప్రభాకర్,ఎంజేఫ్ గాజుల రాజేష్, వనం శ్రీనివాస్, తిప్పర్తి రుక్మా రెడ్డి, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్, లకుమారపు మల్లయ్య డాక్టర్ రఘురాం నాయక్ డాక్టర్ సుధీర్ కుమార్, రఘునాయక్ నారాయణ సింగ్, హరి కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో అల్పాహార వితరణ

దేవరకొండ నవంబర్ 25 వార్త మిర్రర్ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ వారి ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర జనరల్ సెక్రటరీ అలివేలు మంగ హాస్పిటల్లో నిరుపేదలకు ఉచిత అల్పాహారాన్ని అందజేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని అని ఆమె అన్నారు.నిరుపేదలకు లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర తమవంతు సహాయం అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆమె తెలిపారు.



## పరామర్శజి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 25

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని తాట్లవాయి గ్రామానికి చెందిన కొసరి పద్మయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ...వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి, రాజు, సంతోష్, సుధాకర్, మహేష్, నందు, చందు తదితర నాయకులు ఉన్నారు...

# ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

### 2,3,4 తేదీలలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలి

### జిల్లా కమిటీ సమావేశంలో ఎస్ వీరయ్య

మిర్యాలగూడ, నవంబర్ 25 :-( వార్త మిర్రర్)ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించాలని దీనికి కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య పిలుపునిచ్చారు. డిసెంబర్ 2 3 4 తేదీలలో మిర్యాలగూడలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య అధ్యక్షతన సోమవారం సాయంత్రం మిర్యాలగూడలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. ఎన్నికల ముందు పాలకులు అనేక హామీలు ఇచ్చి విస్మరిస్తున్నారని, ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామస్థాయిలో ఉద్యమాలు చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా ఉద్యమాలు చేయాలన్నారు. కమ్యూనిస్టుల పోరాటాల వల్లనే కష్ట జీవుల సమస్యలు పరిష్కారం అవుతాయని

# మట్టి తవ్వకం సక్రమమా....అక్రమమా...?

### -ట్రాక్టర్ల ద్వారా మొరం తరలించడం వల్ల రోడ్లు ధ్వంసం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 25



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కుమ్మరిపల్లి గ్రామ శివారులో గల కాకులగుట్ట వద్ద రైతుల భూములు,ఎస్సారెస్పీ కెనాల్ భూముల లో జేసిబి సాయంతో మట్టిని త్రవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. రాయికల్ మున్సిపల్ లోని ప్రైవేట్ లేఅవుట్లు, ఇళ్ళు, షాపుల పునాదులు, లోతట్టు ప్రాంతాలను నింపేందుకు బేరాలు కుదుర్చుకొని ఇక్కడి మట్టిని త్రవ్వి తరలించేస్తున్నారు. గత కొద్ది రోజులుగా పగలు రాత్రి అనే తేడా లేకుండా ఇష్టారీతిగా మట్టిని తవ్వి పలు ప్రాంతాలకు తరలిస్తున్నారు. దూరాన్ని బట్టి ట్రాక్టర్ రూ. 1500 నుండి 2000 వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా రాత్రి,పగలు కెనాల్ మార్గం గుండా మట్టి వేరే ప్రాంతాలకు తరలించడం వలన కెనాల్ రోడ్డు పూర్తిగా చెడిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని వలన ప్రజా రాకపోకలకు రైతులకు, ప్రజలకు తీవ్రమైన ఇబ్బంది కలుగుతుందని వాపోతున్నారు. దాంతో పాటు విచ్చలవిడి తవ్వకాలవలన పర్యావరణం దెబ్బతినే ప్రమాదం ఉందని, ఇకనైనా రెవెన్యూ, సంబంధిత అధికారులు స్పందించి మట్టి అక్రమ తవ్వకాలను నిలుపుదల చేసి మొరం తరలించే అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజల కోరుతున్నారు.



## యాదవ యువజన సంఘం ఆధ్వర్యంలో బాత్క అశోక్ యాదవ్ కు ఘన సన్మానం

యాదాద్రి వార్థ మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి మండలం, అనాజిపురం యాదవ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ యాదవ సంఘం నాయకులు బాత్క అశోక్ యాదవ్ జన్మదినం సందర్భంగా యాదవ యువజన సంఘం ఆధ్వర్యంలో మా కోల శివకుమార్, బొంగు శ్రీహరి, శ్రీరామ్ ప్రఫుల్ యాదవ్, కొత్తపల్లి శివకుమార్ యాదవ్, బాదుక నవీన్ యాదవ్, ఆధ్వర్యంలో బాత్క అశోక్ యాదవ్ కు ఘన సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదవ యువజన నాయకులు మాట్లాడుతూ యాదవ సమాజానికి తన సేవలు కొనసాగించాలని యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దివ్య ఆశీస్సులు బత్క అశోక్ యాదవ్ ఉండాలని తను చేస్తున్న సేవలను కొనసాగించాలని కోరారు

## అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ



సంస్థాన్ నారాయణపురం నవంబర్ 25 :( వార్త మిర్రర్ ) నారాయణపురం మండల కేంద్రం చెందిన వందనపు శేఖర్ మరియు రజని దంపతులు వారి వివాహ వార్షికోత్సవ సందర్భంగా అయ్యప్ప స్వామి దీక్షలు చేస్తున్నటువంటి భక్తులకు మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలోని శ్రీ శ్రీ మణికంఠ సన్నిధానం స్వాములకు అన్నప్రసాద వి తర కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన పూజారి సోమనబోయిన ఐలయ్య గురుస్వామి మరియు చిలువేరు జంగయ్య గురుస్వామి వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో గురుస్వామి దూసరి వెంకటేష్ గౌడ్ చిలువేరు సాయి బాబా పందుల కార్తీక్ గౌడ్ జనగాం శ్రీను ఏపూరి మహేష్ మరియు సన్నిధానం స్వాములు కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం పై ధమనకాండ మోగించిన సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది నవంబర్ 25మహబూబాబాద్ దళిత గిరిజన పేద రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం ధమనకాండ మహాధర్నకు బయలుదేరిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు కి మార్గమధ్యలో చౌటుప్పల్ మండల కేంద్రం బస్టాండ్ ఆవరణలోని బిఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి, సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గిర్కంటి నిరంజన్ గౌడ్, గుణమోని వెంకటేష్ యాదవ్,నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, బాతరాజు యాదయ్య, మున్సిపల్ యూత్ అధ్యక్షుడు తూర్పునూరు నరసింహ గౌడ్, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, పెద్ద బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..




చెప్పారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణ చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. మతం పేరిట ప్రజల్లో విద్వేషాలు సృష్టించి ప్రజా సమస్యలు పక్కా దారి పట్టే విధంగా పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు చేపట్టాలని కోరారు. డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడ లో సిపిఎం జిల్లా మహాసభలు జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని కోరారు.డిసెంబర్ 2న మహా ప్రదర్శన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, కూన్ రెడ్డి నాగిరెడ్డి, సయ్యద్ హషం, సిహెచ్ లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మార్కండేశ్వర దేవస్థానము లో ఘనంగా కార్తీక దీపోత్సవం

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 25:( వార్త మిర్రర్) నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర దేవస్థానము లో సోమవారం ఘనంగా కార్తీక దీపోత్సవం కార్యక్రమము మహిళా భక్తులచే నిర్వహిచారు.మహాశివుడికి ఎంతో ప్రీతికరమైన కార్తీక మాసంలో చివరి సోమవారం రోజున శివలింగానికి అభిషేకం మరియు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శివ నామాలతో మార్మోగింది అనంతరం కార్తీక దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోదేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేల్, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేష్, ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య, మిర్యాల రాజరత్నం, కోశాధికారి ఏలే నరసింహ, సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు మాకం యాదగిరి, దోర్నాల అంజయ్య,గంజి రాములు, పున్న విజయ్ కుమార్ మాకం రామకృష్ణ, సురపల్లి రాములు మాకం శ్రీనివాస్, కర్నాటి నవీన్ కుమార్, సురపల్లి జవహర్ సింగం భాస్కర్ పద్మశాలి కుల సంఘ పెద్దలు దువ్వ అంజయ్య వంగర రఘు, సోలాపురం వెంకటేశం, గంజి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు



## విశాఖపట్నం రేంజ్ పరిధిలోని జిల్లాలలో పనిచేస్తున్న హెచ్.సీలు మరియు ఏఎస్ఐ లకు ఎస్సై అర్హత పరీక్షలు రేంజ్ డీఐజీ శ్రీ గోపినాథ్ జట్టి ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

విశాఖపట్నం వార్త మిర్రర్ రేంజ్ పరిధిలో పనిచేస్తున్న హెచ్.సీలు మరియు ఏఎస్ఐ లు మొత్తం 40 మంది ఎస్సై అర్హత పరీక్ష లు రెండు రోజులు పాటు విశాఖపట్నం, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్, కైలాసగిరి వద్ద జరుగుతున్నాయి. ఈరోజు జరిగిన వ్రాత పరీక్షలలో మూడు నూతన చట్టాలు, స్పెషల్ అండ్ లోకల్ లాస్, సైంటెఫిక్ ఎయిడ్స్, స్టేషన్ హౌస్ రొటీన్ తదితర అంశాలపై వ్రాత పరీక్షలు నిర్వహించారు. ఎగ్జామినేషన్ బోర్డు చైర్మన్ మరియు డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి ఐపిఎస్., బోర్డు మెంబర్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపిఎస్ మరియు 5వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి మల్లికా గార్గ్ ఆధ్వర్యంలో వ్రాత పరీక్షలు నిర్వహించారు. రేపు అవుట్ డోర్ మరియు మౌఖిక పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు తిరుపతిలో డిసెంబర్ 2 నుంచి ప్రారంభమయ్యే ఎస్సై ట్రైనింగ్ కు వెళ్ళనున్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ శ్రీ పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు మన్మధరావు, రామకృష్ణారావు, రమేష్ మరియు కాంతారావు,రేంజ్ కార్యాలయ మేనేజర్ ఎం.బి.సూర్యారావు, సీనియర్ అసిస్టెంట్ ఉష తదితర అధికారులు మరియు అర్హత పరీక్షలు హాజరైన అభ్యర్థులు పాల్గొన్నారు.



# మొబైల్ ల్యాబ్ ను ప్రారంభించిన పల్లా

విశాఖపట్నం వార్త మిర్రర్ అదానీ గంగవరం పోర్టు సౌజన్యంతో ఏర్పాటు చేసిన సమగ్ర ఆరోగ్య సంరక్షణ పరీక్షా వాహనాన్ని(మొబైల్ మెడికల్ ల్యాబ్ ) గాజువాక శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. పాత గాజువాక కూడలిలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉరుకుల పరుగుల దైనందిన జీవితంలో బిజీబిజీగా గడుపుతూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపే అవకాశం లేకుండా పోతుందని అన్నారు. అనారోగ్య సమస్యలను తొలి దశలోనే గుర్తించి అవసరమైన మందుల వినియోగం ద్వారా వాటిని నయం చేసుకునే అవకాశం ఉంటుందని అందువల్ల ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ మొబైల్ ల్యాబ్ సదుపాయాన్ని ప్రజలంతా ముఖ్యంగా గృహిణులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఇటువంటి మొబైల్ ల్యాబ్ ను ఏర్పాటు చేయటంతో పాటుగా దాని నిర్వహణాబాధ్యతను కూడా గంగవరం పోర్టు యాజమాన్యమే చూసుకుంటుందని, లాభాలను ఆర్జించడంతో ఆగిపోకుండా ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన అదానీ గంగవరం పోర్టు యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వాహనంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా అవసరమైన మందులు కూడా ఇస్తారని, ఈ వాహనంలో నిష్ణాతులైన వైద్యులు, ఇతర సిబ్బంది అందుబాటులో వుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగవరం పోర్టు ప్రతినిధులు కె. యస్. యస్. బాపూజీ, రమేష్, కార్పొరేటర్ బోండా జగన్, టిడిపి నాయకులునాగేశ్వరరావు, డేవిడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.